## అర్ధరాత్రి వేళల్లో పరిశ్రమల నుంచి పొగలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలు

3 లో..






గురువారం 26-2-2026 పేజీలు : 10

# కో ఆప్షన్ పదవులు వరించేదెవరినో?



మెదక్,ఫిబ్రవరి 25

మునిసిపల్ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో అందరి దృష్టి కో ఆప్షన్ సభ్యుల వైపు మళ్లింది. వార్డు సభ్యులు, చైర్మన్లు, వైస్ చైర్మన్ల ఎన్నిక కూడా పూర్తయినందున ఇంతకాలం పదవులపై ఆశలు పెట్టుకున్న ద్వితీయ శ్రేణి నాయకులు ఆదిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. త్వరలో కో ఆప్షన్ పదవులకు నోటిఫికేషన్ జారీ చేసేందుకు యంత్రాంగం కూడా పూర్తిస్థాయిలో సన్నద్ధం అవుతోంది. సాధారణంగా ఒక్కో మునిసిపాలిటీ పరిధిలో నలుగురికి కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పిస్తారు. అలాగే కార్పొరేషన్ పరిధిలో కనీసం నలుగురు నుంచి ఏడుగురు సభ్యులకు అవకాశం కల్పించే వెసులుబాటు ఉన్నది. నిబంధనల ప్రకారం ఒక్కో మునిసిపాలిటీలో ఇద్దరు కో ఆప్షన్ సభ్యులను మాత్రమే తీసుకోవలసి ఉంటుంది. అయితే మునిసిపాలిటీ గ్రేడ్‌ను బట్టి సభ్యుల సంఖ్యను పెంచుకునేందుకు అవకాశం ఉంది. అలాగే కార్పొరేషన్ పరిధిలో నలుగురిని మాత్రమే ఎంపిక చేయాల్సి ఉండగా, అదనంగా మరో ముగ్గురికి కూడా అవకాశం కల్పించే వెసులుబాటు ఉంటుంది.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కొల్చారం (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 25:

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం పరీక్షల తొలి రోజున కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న



2 లో..

## కుర్ర ఇంజనీర్ల 'బాజా' మోగింది

### - నర్సాపూర్ బి.వి.రాజు కళాశాలలో జాతీయ స్థాయి బగ్గీల పోటీలు ప్రారంభం

నర్సాపూర్ (ప్రజాజ్యోతి): ఇంజినీరింగ్ విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టే వేదిక సిద్ధమైంది. నర్సాపూర్‌లోని బి.వి.రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 19వ ఎడిషన్ 'బాజా సే ఇండియా-2026' వేడుకలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జెఎన్‌టియు హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు.-పుస్తక జ్ఞానం కంటే ఆచరణే ముఖ్యం: వీసీఃవిద్యార్థులు కేవలం తరగతి గది పాఠాలకే పరిమితం కాకుండా, ఆచరణాత్మక

5 లో..



# కొండముచ్చు మనుషులతో స్నేహం తీర్చుకుంటుంది దాహం



**నర్సాపూర్ ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):** ఆకలి తీర్చే ఆపన్న హస్తం కనిపిస్తే అడవి జంతువులైనా సరే మచ్చికవుతాయని ఈ దృశ్యం నిరూపిస్తోంది. పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద గల జాతీయ రహదారి 765డి మినీ ప్రయాణ ప్రాంగణంలో బుధవారం ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. గత కొన్ని నెలలుగా పట్టణంలో ఓ కొండముచ్చు ఇక్కడి ప్రజలకు చిరపరిచితమైపోయింది. సాధారణంగా కోతి జాతులు మనుషలను చూసి భయపడటం లేదా ఇబ్బంది పెట్టడం చూస్తుంటాం. కానీ ఈ కొండముచ్చు మాత్రం ఇక్కడి వ్యాపారులతో, స్థానికులతో ఎంతో స్నేహపూర్వకంగా మసలుకుంటోంది. ఎవరికీ ఎటువంటి హాని తలపెట్టకుండా, తనదైన శైలిలో పట్టణంలో తిరుగుతూ అందరినీ అలరిస్తోంది. **ఆకలిని గమనించి.. అరటిని అందించి:** ఎండ తీవ్రతకు సేద తీరేందుకు మినీ ప్రయాణ ప్రాంగణంలోని ప్రహరీ గోడపై ఈ కొండముచ్చు విశ్రాంతి తీసుకుంటుండగా అక్కడికి వచ్చిన ఓ వృద్ధుడు దాని ఆకలిని గమనించి, ప్రేమతో తన వద్ద ఉన్న అరటిపండును ఆ కొండముచ్చుకు అందించాడు. ఆ మూగజీవి ఏమాత్రం బెరుకు లేకుండా ఆయన చేతి నుంచి పండును తీసుకోవడం అక్కడి వారిని ఆశ్చర్యపరిచింది. వ్యాపారులు, ప్రయాణికులు ఇచ్చే తినుబండారాలను ఆరగిస్తూ, ఈ కొండముచ్చు పట్టణ జీవనంలో అంతర్భాగమైపోయింది. అడవి నుంచి దారి తప్పి వచ్చినా, ఇక్కడి మనుషుల మమకారం చూసి ఇది పట్టణాన్ని తన నివాసంగా మార్చుకోవడం విశేషం.



# బీసీ పసి బిడ్డ ప్రాణాలు తీసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

**-ఇందిరమ్మ రాజ్యంలో బహుజనులకు రక్షణ లేదా-పీపడ్ పల్లి మోహన్ బిఎస్పీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు**

**-స్వతంత్రం వచ్చి 70 ఏళ్లు దాటుతున్న కులాల పేరుతో చంపడం సరైంది కాదు**

**-పెత్తందారుల అహంకారాన్ని మాట్టుపెడతాం**



**రాయికోడ్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో బహుజనుల ప్రాణాలకు రక్షణ లేదని బహుజన్ సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పీపడ్ పల్లి మోహన్ విమర్శించారు. బుధవారం నాడు రాయికోడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరలా సమావేశంలో మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల బీసీ చాకలి బిడ్డ ప్రాణాలు బలిగొన్న ఆధిపత్య వర్గాల వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హోం శాఖను తన వద్దే పెట్టుకొని పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చేతకాకుంటే తక్షణమే రాజీనామా చేయాలని మండిపడ్డారు. కులవివక్షతో రజక సామాజిక వర్గానికి చెందిన వారిని ఆలయంలోకి రానివ్వకపోవడంతో జరిగిన గొడవలో 2 నెలల చిన్నారి మృతి చెందితే పోలీసులు నిందుతులను పట్టుకోకుండా వారి పక్షానే మాట్లాడటం సిగ్గుచేటాని వాపోయారు. రాష్ట్రంలో బహుజన కులాల పై దాడులు,దౌర్జన్యాలు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి ప్రత్యేక ఆర్థిక సహాయం చేసి రక్షణ కల్పించాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయకుంటే బహుజనులంతా ఏకమై పెద్దఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, అసెంబ్లీ నీ ముట్టడి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ హెచ్చరించారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కొల్చారం (ప్రజాజ్యోతి) పిబ్రవరి 25:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం పరీక్షల తొలి రోజున కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మరియు అధికారులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా అధ్యక్షులుగా టి రాజేష్ ఎన్నిక



**జహీరాబాద్, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ ):** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) సంగారెడ్డి 08వ జిల్లా మహా సభలు 20, 21 తేదీలలో జహీరాబాద్ పట్టణంలో జయప్రదంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ మహాసభలో కొహీర్ మండలం పిచ్చేరాగడి గ్రామానికి చెందిన టి రాజేష్ నీ జిల్లా కార్యదర్శి ఏకగ్రీవంగా ఎనుక్కోవడం జరిగింది. ఈ సందర్భంగా టి.రాజేష్ మాట్లాడుతూ.. నా పై పెట్టిన బాధ్యతను విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తానని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని విస్మరించడం సరికాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కొఠారి కమిషన్ ప్రకారం 10 నిధులు కేటాయించాలనీ, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధులు కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో నిధులు కేటాయించా లని డిమాండ్ చేశారు. జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటలు నిర్వహిస్తామన్నారు.

# ప్రజలకు మోసం చేస్తున్న ఫామ్ ల్యాండ్ ల పైన చర్యలు తీసుకోవాలి

**సర్వే చేసి రిజిస్ట్రేషన్ చేయాలి**

**మండల కెవిపిఎస్ నాయకులు గణపతి తుకారం**

**నారాయణఖేడ్ పిబ్రవరి 25 ప్రజా జ్యోతి):** ప్రజలకు మోసం చేస్తున్న ఫామ్ ల్యాండ్ ల పైన చర్యలు తీసుకోవాలని సర్వే చేసి రిజిస్ట్రేషన్ చేయాలనిమండల కెవిపిఎస్ నాయకులు గణపతి తుకారం తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గణపతి మాట్లాడుతూ..... నాగలిగిద్ద మండలంలో ఇటీవల వివిధ పేర్లతో హరితవనం, మదర్ ఇండియా, వి జె ఆర్, అరబిందో లాంటి ఏర్పడిన ఫార్మ్ ల్యాండ్స్/వెంచర్ల కారణంగా భూములు కొనుగోలు చేసిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ముఖ్యంగా హైదరాబాద్ ప్రాంతానికి చెందిన పలువురు అమాయక ప్రజలు సరైన సర్వే లేకుండా, కేవలం రోడ్డు పక్కన లేదా గట్టు దగ్గర చూపించిన భూములనుకొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. భూములు కొనుగోలు చేసిన అనంతరం 6 నెలల నుంచి ఒక సంవత్సరం తరువాత తమ భూమి ఎక్కడుందో స్థలం తెలుసుకోవడానికి వెళితే, అవి చెరువు గట్టు, కొండ గట్టు లేదా ఇతర అనుకూలం కాని ప్రాంతాల్లో ఉన్నట్లు తెలిసి బాధితులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, సరైన సర్వే మరియు మ్యాపింగ్ లేకుండా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. అలాగే ఒక్క గుంట రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఫార్మ్ ల్యాండ్ నిర్వాహకులు తహసీల్దార్ కార్యాలయం వద్ద రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు వసూలు చేస్తూ, స్పష్టమైన మ్యాపింగ్ లేకుండానే రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా వెలిసిన ఫార్మ్ ల్యాండ్స్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని, భూములకు తప్పనిసరిగా పూర్తి స్థాయి సర్వే మరియు మ్యాపింగ్ నిర్వహించిన తరువాత మాత్రమే రిజిస్ట్రేషన్లు చేయాలని, గుంటల చొప్పున రిజిస్ట్రేషన్ చేసే ముందు కొనుగోలుదారులకు మీరు భూమి చూశారా కబ్జా చేసుకున్నారా అని అడిగి భూములు కొనుగోలు చేసిన బాధితులకు న్యాయం జరిగేలా రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు. ప్రజలను మోసం చేస్తున్న ఇలాంటి వాళ్లపై ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోని రిజిస్ట్రేషన్లు ఆపాలని లేనియెడల ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ చేసే ముందు సర్వే చేసిన తర్వాతనే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల కెవిపిఎస్ నాయకులుపాల్గొన్నారు.



# మార్చి 2 లోగా నిబంధనలకు అనుగుణంగా నిదులను ఖర్చు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 25 : ప్రభుత్వ నూతన ఉన్నత



పాఠశాల మెదక్ హై స్కూల్ లో మెదక్ జిల్లాలోని 31 పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరై ప్రతి పాఠశాలకు మంజూరైన నిధులను మార్చి రెండవ తారీఖు వరకు ఖర్చు చేయాలని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా ఖర్చు చేసి పాఠశాల మరియు విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా చూడాలని నియమాలు పాటించకుండా ఖర్చు చేసినటువంటి ప్రధానోపా ధ్యాయులు అందరి పైన క్రమశిక్షణ రహిత చర్యలు తీసుకుంటా నని తెలిపారు.అలాగే పాఠశాలకు మంజూరై నటువంటి సివిల్ వర్క్స్ అన్ని కూడా సకాలంలో పూర్తయ్యే విధంగా సంబంధిత కాంట్రాక్టర్లు మరియు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారితో సంప్రదించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, ఫైనాన్స్ అండ్ అకౌంట్ ఆఫీసర్ సుదర్శన మూర్తి, ఏఎస్ఓ నవీన్, సీఎంవో రాజు,మెదక్ మండల విద్యాధికారి శంకర్ పాల్గొన్నారు.

# ప్రాణాలకు ముప్పుగా మారిన విద్యుత్ తీగలు

**వేలాడుతున్న పట్టించుకోని అధికారులు**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిః పెద్ద శంకరంపేట మండలం



మల్కాపూర్ గ్రామంలో విద్యుత్ తీగలు చాలా కాలంగా వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. ఇళ్ల మధ్యగా, వీధులపైగా తక్కువ ఎత్తులో ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చిన్నపాటి వర్షం పడినా, గాలి వీచినా విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని స్థానికులు చెబుతున్నారు. తీగలు ఒకదానికొకటి తాకి చిమ్మర్లు కనిపిస్తున్నాయని, రాత్రి వేళల్లో మరింత భయం కలుగుతోందని తెలిపారు.సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరుగకముందే తీగలను సరిచేసి, బలహీనమైన స్తంభాలను మార్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి గేదె మృతి

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిః

పెద్ద శంకరంపేట మండలం తిరుమలపురం శివారులో



ప్రమాదకరంగా ఉన్న ఇనుప విద్యుత్ స్తంభం కారణంగా గేదె మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికుల వివరాల ప్రకారం సాకలి బుజ్జమ్మ భర్త సాయిలు బర్లు మేపుతుండగా గేదె విద్యుత్ స్తంభానికి తగిలి అక్కడికక్కడే చనిపోయింది. గ్రామంలో పాత, దెబ్బతిన్న స్తంభాలు ప్రమాదంగా ఉన్నాయని పలుమార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోలేదని గ్రామస్థులు ఆరోపించారు. మూగజీవి ప్రాణం కోల్పోవడం బాధాకరమని, వెంటనే ప్రమాదకర స్తంభాలను తొలగించి బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# అర్ధరాత్రి వేళల్లో పరిశ్రమల నుంచి పొగలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలు

**- పట్టించుకోని పీసీబీ అధికారులు**

**- జిల్లా పొల్యూషన్ అధికారుల నిర్లక్ష్యమే ఎక్కువ అంటున్న ప్రజలు**

**- ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్న లార్విన్ పరిశ్రమ నుంచి అర్ధరాత్రి వేళల్లో పొగ రూపంలో వెదజల్తున్న కాలుష్యం**

**మనోహరాబాద్, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి ):**

మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్న లార్విన్ పరిశ్రమ నుంచి అర్ధరాత్రి పూట పొగ కాలుష్యం వెదజల్లడంతో కొండాపూర్ గ్రామానికి అనుకొన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక కాలుష్యం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కొండాపూర్ గ్రామ ప్రజలు పరిశ్రమపై మండిపడుతున్నారు. పరిశ్రమలపై వెదజల్లుతున్న కాలుష్యం ఎందుకు వస్తుందని పట్టించుకోకపోవడం పొల్యూషన్ అధికారులు మామూలతో సరిపెట్టుకుంటున్నారని ప్రజలు పెద్దవా చేస్తున్నారు. జిల్లా పొల్యూషన్ అధికారులు ఏం చేస్తున్నారని పక్కనే ఉన్న గ్రామ ప్రజల ఇండ్లు పొగరుతున్నాయని పలుమార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా పొల్యూషన్ అధికారులకు నెలవారి మామూలే అలవాటు పడ్డారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్న కొండాపూర్ గ్రామానికి ఆనుకొని ఈ లార్విన్ పరిశ్రమ ఉండటంతో అర్ధరాత్రి పూట పొగ రూపంలో కాలుష్యం వెదజల్లడంతో కాకుండా శబ్ద కాలుష్యంతో



నిద్ర ఉండడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కొండాపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు. రాత్రి వేళల్లో నిద్ర మత్తులో ఉన్న ప్రజలకు పొగ కాలుష్యంతో ముక్కు గొంతులో పట్టేస్తున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**పి సి బి ఈ ఈ వివరణ :** మెదక్ జిల్లా పిసిబి అధికారి ఈ వివరణ కోసం కోరగా సమాధానం లేకుండా కుమార్ పాట పనిచేస్తున్నారు. ప్రజల జీవితపత్యాలతో బత్తు ఫోన్ చేస్తే పిసిబి అధికారి ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం సూచనయమని ప్రజలు పిసిపి అధికారులపై మండిపడుతున్నారు.

# వైభవంగా శివ పంచాయతన శ్రీ హనుమాన్ విగ్రహప్రతిష్ఠాపనలికార్యక్రమం

**హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

**రామాయంపేట,ఫిబ్రవరి 25: ప్రజా జ్యోతిః**

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామంలో నూతనంగా పునః నిర్మించిన శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ సహిత శివ పంచాయతన స్వామి దేవాలయ పునఃనిర్మాణ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మైనంపల్లి రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, కోమటిపల్లి గ్రామస్తులు ఆయనకు పూర్ణకుంభంతో, మేళతాళాల మధ్య ఘన స్వాగతం పలికారు.అనంతరం మైనంపల్లి హనుమంతరావు దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసిఆశీర్వదించారు అధినాయకుడు మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు బెజవాడ లావణ్య నాగరాజు చైర్మన్ మోడల్ స్కూల్ మరియు



కస్తూర్బా పాఠశాలను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు, వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్,దేవుని రంజిత్, బైరం సప్న కుమార్, గుగులోతు రవి,సరాపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు. దేవాలయ ప్రతిష్ఠాపన సందర్భంగా రామాయంపేట పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

# ఐదేళ్ల లో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

**సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ )**

**అప్పాజీ పల్లి గ్రామంలో మహిళా సమైక్య భవనానికి భూమి పూజ**



**కొల్చారం( ప్రజాజ్యోతి) పిబ్రవరి 25:**

ఐదేళ్ల కాలంలో గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ ) స్పష్టం చేశారు. బుధవారం అప్పాజీ పల్లిలో ఎన్ ఆర్ ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైనా 10 లక్షలతొ మహిళా సమైక్య భవనం నిర్మాణం కోసం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో నందనవనంగా తీర్చిదిద్దుతానని అన్నారు.గ్రామంలో మహిళా సమైక్య భవనం నిర్మాణ శంకుస్థాపన లో గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్(గజిని) తొ పాటు ఉప సర్పంచ్ చలం నర్సింలు, భూమి పూజ చేసి ముగ్గు పోసి పనులు ప్రారంభిం చారు. ఈ భవనం నిర్మాణం వల్ల మహిళలు సమావేశాలు మరియు వారి అభివృద్ధి కోసం చర్చించుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫణీంద్ర కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ , వార్డు సభ్యులు సదాల నర్సింలు ,మానేపల్లి సావిత్రి, కాదూరి సుశీల ,రామంజం, గ్రామ మహిళా సంఘ సభ్యులు చలం నాగరాణి, కాదూరు శోభ ,మహిళా సంఘం సిఏ అశోక్ ,కౌడిపల్లి లక్ష్మి, కన్నెబోయిన అనిత, స్కూల్ చైర్మన్ నాగమణి ,బక్కి బాణయ్య ,గ్రామ యువకులు చింతల సురేందర్,చలం రాములు, దాది కృష్ణ ,పితిరి శీను ,తిమ్మకపల్లి సుధాకర్, కాదూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ యుగంలో అప్రమత్తతే రక్షణ

**-ఓటీపీ చెబితే ఖాతా ఖాళీ- హెల్మెట్ లేకపోతే ప్రాణం ఖాళీ**

**-రోడ్డు భద్రతపై విద్యార్థులకు స్పష్టమైన మార్గదర్శకాలు: సిఐ రంగా కృష్ణ**




**వెల్దుర్తి ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 25:**
వెల్దుర్తి మండలం కుకునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు మరియు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగా కృష్ణ, వెల్దుర్తి ఎస్ఐ రాజు మరియు ఎల్దుర్తి పోలీస్ సిబ్బంది హాజరై విద్యార్థులకు చైతన్య సందేశం అందించారు. ఈ సందర్భంగా సిఐ రంగా కృష్ణ మాట్లాడుతూ నేటిడిజిటల్‌యుగంలోసైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని హెచ్చరించారు. సోషల్ మీడియా మోసాలు, ఆన్‌లైన్ గేమింగ్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలుఇవన్నీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్నాయని తెలిపారు. తెలియని లింకులను క్లిక్ చేయరాదని, వ్యక్తిగత వివరాలు లేదా ఓటీపీని ఎవరితోనూ పంచుకోరాదని స్పష్టం చేశారు. ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. రోడ్డు భద్రతే జీవ రక్షణహెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించాలి, వేగ పరిమితులను కచ్చితంగా పాటించాలి, డ్రైవింగ్ సమయంలో అప్రమత్తత అవసరంవిద్యార్థులు సైబర్ అవగాహకులుగా మారి, తమ కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారాం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 10 లక్షల రూపాయలకే మహిళసమైక్య భవన నిర్మాణం భూమి పూజ

**నాగసన్పల్లి గ్రామ సర్పంచ్ రవికుమార్**

**సదాశివపేట ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి:**
నగ్సన్ పల్లి గ్రామంలో బుధవారం ఎన్ఆర్ఈజీఎస్ లక్షల రూపాయలుచేమహిళ డ్వాక్రా సమైక్య భవన నిర్మాణం కొరకు సర్పంచ్ కాశీపురం రవికుమార్ భూమి పూజ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యొక్క నిధులు యన్ ఆర్ ఇ జి ఎస్ ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందని ఈ యొక్క నిధులతో డ్వాక్రా గ్రూప్ మహిళా సమైక్య భావన నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని. గ్రామంలో అభివృద్ధి విషయంలో సభ్యులు అందరూ కూడా పార్టీలకతీతంగా కలిసి రావాలని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతానని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అనూష మరియు గ్రామ ఉపసర్పంచ్ పాలాడి ప్రశాంత్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు రవి, లత, సుమిత్ర, మంగమ్మ, నర్సింలు, సుధా, నరసింహా గౌడ్, మరియు మాజీ సర్పంచ్ మరియు మాజీ ఉపసర్పంచ్ మరియు గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు గ్రామ డ్వాక్రా మహిళలు మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు, గ్రామం మహిళాలు తదితరులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. 10 లక్షలతో డ్వాక్రా మహిళా గ్రూప్ భవన నిర్మాణం పనులకు భూమి పూజ



నిర్వహిస్తున్న సర్పంచ్ రవికుమార్

# డ్వాక్రా మహిళా సంఘం భవనాల భూమి పూజ కార్యక్రమం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న**



**సదాశివపేట ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి:**
మండలంలోని నిజాంపూర్ గ్రామ పరిధిలోని తిమ్మన్నగూడెం. నిజాంపూర్. ఎస్సీకాలనీ. లో బుధ వారం మూడు డ్వాక్రా భవనాల భూమి పూజ కార్యక్రమం గ్రామ సర్పంచ్ జోగ్రీ గల తులసి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న హాజరై భవనాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి . పేదప్రజల సంక్షేమం అధికార కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని ప్రజలు ఆ పోహాలకు గురికా వద్దన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పెద్దలు జగ్గారెడ్డి. టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహాయ సహకారాలతో గ్రామాలు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. జరగనున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి మండల పరిషత్ పై జెడ్పి పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బుచ్చి రాములు. వార్డు సభ్యులు శేఖర్. గోపాల్ .నరసమ్మ. అనంతకృష్ణ .మౌనిక .ఎక్స్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి. సంజీవరెడ్డి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ శైలేందర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు. డ్వాక్రా గ్రూప్ భవనానికి భూమి పూజ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న.

# రాధ కృష్ణ ఉన్నత పాఠశాల విద్యార్థులతో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం






**రాయికోడ్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి ):** 9వ తరగతి సోషల్ పాఠ్యాంశంలో గల రోడ్ సేఫ్టీ కి సంబంధించిన ప్రాజెక్టు నిమిత్తం రాయికోడ్ మండల కేంద్రంలోని రాధాకృష్ణ మెమోరియల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ చైతన్య కిరణ్ గారితో వివిధ రకాల ప్రమాదాల గురించి అదే విధంగా ఈ నెలలో జరిగినటువంటి ట్రాఫిక్ కేసుల నమోదు గురించి తెలుసుకోవడం జరిగింది. అందులో భాగంగా రాయికోడ్ ఎస్ఐ గారు పాఠ్యాంశం లోని ప్రాజెక్ట్ దృష్ట్యా విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగించిన కేసుల గురించి వివరించడం జరిగింది. అలాగే నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి పిల్లలు భవిష్యత్తులో ఎలా ఉండాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయుడు శశి సార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే కృషితో మెదక్ కు లోనే టెన్త్ స్పాట్ వాల్యుయేషన్

**ఎమ్మెల్యే రోహిత్ కు ఉపాధ్యాయ సంఘాల అభినందనలు**

**- రాష్ట్రంలోనే మెదక్ జిల్లాకు గుర్తింపు తీసుకొస్తున్న ఎమ్మెల్యే రోహిత్**

**-- ఎమ్మెల్యేను అభినందించిన ఉపాధ్యాయులు, నాయకులు**

**మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 25:**
గతంలో అన్ని రంగాల్లో వెనుకబడిన మెదక్ జిల్లాకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రత్యేక చొరవతో మెదక్ జిల్లా కేంద్రం కు ఎంతో గుర్తింపునిస్తుంది. ఇటీవలే మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా, అలాగే గతంలో ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ కల్పించడంతో పాటు బుధవారం బోర్డ్ ఆఫ్ సెకండరీ అధికారులతో మాట్లాడి మెదక్ లోనే టెన్త్ స్పాట్ వాల్యుయేషన్ కోసం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అధికారులతో మాట్లాడి మెదక్ లోని ఏర్పాటు చేసేలా అనుమతి ఇస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయం పట్ల గతంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూడా ఎమ్మెల్యేను కలిసి విన్నవించుకున్నారు. ఎట్టకేలకు మెదక్ కు టెన్త్ స్పాట్ వాల్యుయేషన్ తీసుకురావాలనే పట్టుదలతో ఎమ్మెల్యే రోహిత్ ఉన్నత విద్యాశాఖ అధికారులతో మాట్లాడి మెదక్ లోనే స్పాట్ వాల్యుయేషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ గుర్తింపు రావడం కోసం ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి మెదక్ స్పాట్ వాల్యుయేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేసినందుకుగాను ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రాంత ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా మెదక్ ప్రాంతానికి విద్యారంగంలో వివిధ గుర్తింపు హోదాల కోసం కృషి చేసిన ఎమ్మెల్యే రోహిత్ రాబోయే రోజుల్లో మెదక్ మరింత పేరు తీసుకువచ్చేలా చూడాలని కోరుతున్నారు.



# మెదక్ జిల్లాకు పదవ తరగతి మూల్యాంకన కేంద్రం మంజూరు

### బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు



నూతనంగా మెదక్ జిల్లా ఏర్పడ్డ మొదలు అనేక సార్లు నాటి ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దృష్టికి మరియు మంత్రి దృష్టికి తీసుకెళ్లిన కనీసం స్పందించకపోవడం బాధాకరం, నాడు అనేకసార్లు కలెక్టర్ డి ఓ దృష్టిలోకి తీసుకెళ్లి మా మెదక్ జిల్లాకు పదవ తరగతి మూల్యాంకన కేంద్రం మంజూరు చేయాలని విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు పేర్కొన్నారు,,,, ఇట్టి విషయమై డీఎస్సీ కి కూడా చాలా సందర్భాల్లో ప్రాతినిధ్యం చేయడం జరిగింది కానీ నేడు మా ఎంపీ శ్రీ రఘునందన్ రావు గారు పట్టుదలతో అడిగినదే మొదలు డివో కు సూచనలు చేస్తూ కలెక్టర్తో మాట్లాడి డీఎస్సీకి తాను స్వయంగా ప్రాతినిధ్యం చేస్తూ ఇట్టి విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే మెదక్ వెంటనే పదో తరగతి పట్టుబట్టి మూల్యాంకన కేంద్రాన్ని మంజూరు చేయించిన ఘనత మా ఎంపీ రఘునందన్ రావు గారిది మా ఎంపీ రఘునందన్ రావు గారికి మెదక్ జిల్లా పక్షాన నమస్కారాలు అభినందనలు తెలియజేస్తున్నాం. గత సంవత్సరము కూడా ఇట్టి విషయం ఐ మా ఎంపీ తీవ్ర ప్రయత్నాలు కూడా చేశారు ఆరోజు ప్రభుత్వం కూడా మాట ఇవ్వడం జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం కచ్చితంగా మెదక్ జిల్లా కేంద్రంలో 10వ తరగతి మూల్యాంకన కేంద్రాన్ని మంజూరు చేస్తామని మాట కూడా తీసుకోవడం జరిగింది, భారతీయ జనతా పార్టీకి తోడుగా అనుబంధంగా ఉంటున్న తపస్ మెదక్ జిల్లా. కూడా అనేకసార్లు ప్రాతినిధ్యం చేయడం మా ఎంపీ గారికి విన్నవించడం జరిగింది, మా ఎంపీ రఘునందన్ రావు మొండి పట్టుదలతో నా మెదక్ జిల్లా కేంద్రంలో ఎట్టి పరిస్థితుల్లో పదో తరగతి మూల్యాంకనం కేంద్రాన్ని మంజూరు చేయాలని తనే స్వయంగా డీఎస్సీకి వెళ్లి ప్రాతినిధ్యం చేయడం కూడా జరిగిందని ఆయన అన్నారుపట్టుబట్టి వదలకుండా ఎట్టి పరిస్థితుల్లో మెదక్ జిల్లా కేంద్రంలో పదో తరగతి మూల్యాంకన కేంద్రాన్ని మంజూరు చేయిస్తానని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు మా ఉపాధ్యాయ సంఘమైన తపస్ కార్యకర్తలకు మాట ఇచ్చి నిలబెట్టుకున్న మహా నాయకుడు మా ఎంపీ రఘునందన్ రావు మా జిల్లా యొక్క కల మా జిల్లాను పట్టించుకున్న నాధుడే లేడు అటువంటి మెదక్ ను విద్యారంగంలో ముందుకు తీసుకెళ్లాలని విద్యలో మెదక్ పట్టణ కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పముతో విద్యా వ్యవస్థ గురించి అనేకమార్లు డివో మెదక్ గారి కూడా సూచనలు చేయడం జరిగింది మా ఎంపీ గారికి విద్యా వ్యవస్థ పై ఉన్న మక్కువ ప్రేమ తను కూడా ఒక ఉపాధ్యాయుడిగా పని చేసిన వ్యక్తిగా తన జిల్లా కేంద్రం మెదక్ కు పదవ తరగతి మూల్యాంకన కేంద్రాన్ని మంజూరు చేయించిన గొప్ప నాయకునికి మా మెదక్ జిల్లా పట్టణ ప్రజల పక్షాన జిల్లా ప్రజల పక్షాన ఉపాధ్యాయులందరి పక్షాన భారతీయ జనతా పార్టీ కార్యకర్తల పక్షాన మా ఎంపీ గారికి మనస్ఫూర్తి నమస్కారాలు శుభాభినందనలు తెలియజేస్తున్నాం రాగి రాములు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు.ు

# బిఆర్ఎస్ నాయకుని

### కుమారుని వివాహకార్యక్రమంలో పాల్గొన్న మాజీఎమ్మెల్యే క్రాంతి కిరణ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్మునిపల్లి

ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి:పోల్కంపల్లి గ్రామానికి చెందిన మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రైకోడ్ మునిపల్లి ఏఎంసీ మాజీ డైరెక్టర్ కుమ్మరి శేఖర్ కుమారుడి మహేష్ భవాని వివాహం కంకోల్ లక్ష్మీ కన్వెన్షన్ లో జరగగా మండల నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన



అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గారు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్ కార్యక్రమంలో మునిపల్లి మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్ మండల ప్రధాన కార్యదర్శి శశి కుమార్ ఖమ్మం పల్లి మాజీ సర్పంచ్ పైతర మొగులయ్య ఖమ్మం పల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేతరి మానయ్య, పోల్కంపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోయిన సంగమేశ్వర్ . బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుర్ర సురేష్ ,పోల్కంపల్లి ఆంజనేయులు, గొర్రె గట్టు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుర్ర ఇంజనీర్ల 'బాజా' మోగింది

### - నర్సాపూర్ బి.వి.రాజు కళాశాలలో జాతీయ స్థాయి బగ్గీల పోటీలు ప్రారంభం





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** ఇంజినీరింగ్ విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టే వేదిక సిద్ధమైంది. నర్సాపూర్‌లోని బి.వి.రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 19వ ఎడిషన్ 'బాజా సే ఇండియా-2026' వేడుకలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జెఎన్‌టియు హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. **-పుస్తక జ్ఞానం కంటే ఆచరణే ముఖ్యం: వీసీ:**విద్యార్థులు కేవలం తరగతి గది పాఠాలకే పరిమితం కాకుండా, ఆచరణాత్మక అనుభవం గడించాలని 'వీసీ' సూచించారు. ప్రస్తుతం ప్రపంచమంతా ఐసీ ఇంజిన్ల నుంచి ఎలక్ట్రిక్ వాహనాల వైపు మారుతోందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి నూతన సాంకేతికతను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. బాజా వంటి పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందిస్తాయని కొనియాడారు. **-దక్షిణ భారతంలో బీవీఆర్ఐటీ అరుదైన ఘనత:**వరుసగా మూడో ఏడాది బాజా పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం తమ విద్యాసంస్థకు దక్కిన గౌరవమని శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఆదిత్య విస్సం పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో వరుసగా మూడు ఎడిషన్లను నిర్వహించిన ఏకైక కళాశాలగా బీవీఆర్ఐటీ గుర్తింపు పొందిందన్నారు. తమ ప్రాంగణంలోని ప్రత్యేక ఏటీవీ ట్రాక్ విద్యార్థుల ప్రతిభను పరీక్షించేందుకు సిద్ధంగా ఉందని తెలియ చెప్పారు. **-సత్తా చాటనున్న 200 బృందాలు:**దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన విద్యార్థులు తాము స్వయంగా రూపొందించిన ఆల్-టెరైన్ వాహనాలతో ఈ పోటీల్లో తలపడనున్నారు. డిజైన్, వేగం, పట్టు మరియు నాలుగు గంటల పాటు సాగే ఎండ్యూరెన్స్ పరీక్షల ద్వారా విజేతలను నిర్ణయిస్తారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ బలరాజ్ సుబ్రమణ్యం, కన్వీనర్ సయ్యద్ అలీ, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళీకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి:** పట్టణంలో నీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన అనిమిశెట్టి సుకుమార్ కుమారుడు శశికిరణ్ లాస్య ల వివాహ వేడుకల్లో స్థానిక సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి శ్రేణులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకల్లో పార్టీ పట్టణ మల్లన్న, పార్టీ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్. కోదూరు అంజయ్య. విద్యసాగర్ రెడ్డి. సిహెచ్ సత్యనారాయణ. అనిమిశెట్టి జయప్రకాష్. కృష్ణ తదితర పార్టీ శ్రేణులు వివాహ వేడుకల్లో నూతన దంపతులను ఆశీర్వదించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# నిజాయితీని చాటుకున్న దంపతులకు సన్మానం



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 25:** మండల పరిధిలోని కోరంపల్లి గ్రామానికి చెందిన కటికే పాష పర్స్ ని పోగొట్టుకున్నాడు, అందులో 5000 రూపాయలు, ఆధార్ కార్డ్,పాన్ కార్డ్ , డ్రైవింగ్ లైసెన్స్ లు ఉన్నాయి, ఈ పర్సు అటుగా వెళ్తున్నా సూరంపల్లి గ్రామానికి చెందిన కుర్మ నర్సింలు-లక్ష్మీ అనే దంపతులకు పర్సు దొరకడంతో వారు స్థానిక టేక్మాల్ పోలీస్ స్టేషన్ కి తెచ్చి ఇచ్చారు. నిజాయితీని చాటుకున్న దంపతులకు హెడ్ కానిస్టేబుల్ సంగయ్య,మహిళా కానిస్టేబుల్ శరణమ్మ లు ఆ దంపతులను అభినందించి శాలువాతో సన్మానించారు. వెంటనే ఆ పర్సును పోలీస్ వారు కటికే పాష కు అందజేశారు. అనంతరం కుర్మ నర్సింలు-లక్ష్మీ దంపతులకు పాష కృతజ్ఞతలు తెలియజేశారు.



# కాంట్రాక్ట్ కార్మికుల క్రమ బద్ధీకరణ చేయాలని బి ఎం ఎస్ డిమాండ్

**-జిల్లా కేంద్రం కలెక్టరేట్లో బిఎంఎస్ నిరసన -అధికారులకు వినతిపత్రం అందజేత**

**మెదక్ కొల్చారం (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 25 :** కార్మికుల ప్రయోజనాల కోసం 6 డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రం కలెక్టర్ లో నిరసన చేపట్టారు. బి ఎం ఎస్ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా పిఏఫ్ మరియు ఈ ఎస్ ఐ కార్యాలయాల వద్ద నిరసన ప్రదర్శన చేపట్టి ప్రధాన డిమాండ్లు నెరవేర్చాలని వినతి పత్రాలు అందజేశారు. 1.ఈ పి ఎఫ్ ఓ సహకారంలో వేతన పరిమితి. 2.ఈ ఎస్ ఐసి సహకారంతో వేతన పరిమితి పెంపు. 3.ఈపిఏస్ 95 పెన్షన్ పెంపు. 4.ఆయుష్మాన్ భారత్ సౌకర్యం 5.కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణ6.స్కీమ్ వర్కర్ల గుర్తింపు."కార్మికుల ఐక్యతే దేశ బలం" అంటూ జిల్లా భారతీయ మజ్దూర్ సంఘ్ తరపున జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో భారతీయ మజ్దూర్ సంఘ్ మెదక్ జిల్లా కమిటీ నిరసన ప్రదర్శన తెలియజేసామని అధ్యక్షులు వడ్ల నర్సిములు తెలిపారు .ఈ నిరసన ప్రదర్శనలో జిల్లా అధ్యక్షుడు: వడ్ల



నర్సింలు తొ పాటు ,ప్రధాన కార్యదర్శి కుల్ల నర్సింలు,సహాయ కార్యదర్శి యేశం నవీన యాదవ్,మరియు కార్యకర్తలు బి.ప్రసాద్, ఎం ఈశ్వర్,మధు, సామెల్ పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన

**బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే**

**సదాశివపేట ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి:** నియోజకవర్గ పరిధిలో బుధవారం నాడు జరిగిన పలు వివాహ వేడుకల్లో బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్ పాండే వారి పార్టీ శ్రేణులు సంగారెడ్డి జిల్లా నియోజకవర్గం సంగారెడ్డి మల్కాపూర్ ఆ రోడ్ జిసి గార్డెన్స్. సదాశివపేట్ మద్దికుంట ఆ రోడ్ కింగ్ గార్డెన్స్ కంది మండలం తునికల తండా లో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వదువ వరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుకల్లోబిజెపి పార్టీ శ్రేణుల. పాల్గొన్నారు.వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే తదితరులు పాల్గొన్నారు.



# అనిమిశెట్టి వారి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన పులిమామిడి రాజు

**సదాశివ పేట ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి:** బుధవారం నాడు పట్టణ పరిధిలో జరిగిన బాలాజీ ఫంక్షన్ హాల్.అన్మిశెట్టి వారి వివాహవేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు వారి పార్టీ శ్రేణులుపాల్గొని అన్మిశెట్టి మాధవి సుకుమార్ దంపతుల కుమారుడు శశికిరణ్ లాస్య దంపతుల వివాహ వేడుకల లో పాల్గొని వధూవరులను ఆశీర్వ దించి శుభ కాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో మిత్రులు డాక్టర్. శ్రీనివాస్, అన్మిశెట్టి ఫ్యామిలీ సభ్యులు మల్లేశం, అనిల్, అరుణ్ మరియు పి. ఎం. ఆర్. యువసేన నాయకులు అనిశెట్టి వారి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన పులిమామిడి రాజు వారి పార్టీ శ్రేణులు



తదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షల 71 వేయి టాక్స్ ను చెల్లించిన ఆర్టీసీ

**చెక్కును కమిషనర్ కు అందించిన మేనేజర్ సురేఖ**



**మెదక్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 25:** మెదక్ ఆర్టీసీ డిపో ఆస్తులకు సంబంధించిన 2025-26 సంవత్సరానికి గాను మున్సిపల్ టాక్స్ ను బుధవారం నాడు కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి 2,71 801/- రెండు లక్షల డెబ్బై ఒక వేయి ఎనిమిది వందల ఒక్క రూపాయి సంబంధించిన చెక్కును మెదక్ డిపో మేనేజర్ సురేఖ అందించారు.ఆమె వెంట డిపో సూపరిండెంట్ ఎం. రాధా కిషన్ రావు, అకౌంటెంట్ రామకృష్ణ, మున్సిపల్ బిల్ కలెక్టర్ ప్రహ్లాద్ లు ఉన్నారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్

**-ఎంపిడిఓ సింగారపు కుమార్**

**-ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి క్రీడా పోటీలు**





**నెల్లికుదురు, ఫిబ్రవరి 26,(ప్రజా జ్యోతి):** క్రీడల్లో రాణించిన విద్యార్థులకు ఉజ్వలభవిష్యత్ఉంటుందని మండల అభివృద్ధి అధికారి సింగారపు కుమార్ సూచించారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం "మేర యువ భారత్" వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ క్రీడాలకు తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం లోజరిగిన క్రీడా ప్రారం భోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరై ఎంపిడిఓ కుమార్ మాట్లాడు తూ,క్రీడల పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల మాన సిక ఉల్లా సం,శారీరక ఉత్సా హం కలుగు తుందన్నారు. మండల స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయి క్రీడా పోటీలకు స్వాగతం పలుకుతూ మీరందరూ కూడా బ్లాక్ స్థాయిలో ఏ విధంగా అయితే అర్హత సాధించి జిల్లాస్థాయి వరకు వచ్చారు అదేవిధంగా జిల్లాస్థాయిలో కూడా మీరందరూ అర్హత సాధించి పై స్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు.తోలుత క్రీడాలను స్థానిక సర్పంచ్ పులి వెంకన్న, ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు క్రీడాలను లాంఛనంగా ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ కొమురయ్య ప్రోగ్రాం కోఆర్డినేటర్ ధరావత్ రాజేందర ఇతర బ్లాక్ ల నుంచి వచ్చినటు వంటి క్రీడాకారులు తదిత రులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ ఆట వస్తువుల కిట్లు ఆవిష్కరణ

**కేసముద్రం, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):** ఎంపిపిఎస్ కల్వల ప్రాథమిక పాఠశాలకు పూర్వ ప్రాథమిక విద్య ను అందించుటకు మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు ఆసక్తిగా విద్యాబోధన చేయుటకు గాను రకరకాల ఆట వస్తువులు, ఆకర్షణీయ మైనా వస్తువులు, బోధనోపకరణాలు రాష్ట్ర ప్రభుత్వంచే అందజేయడం జరిగింది. ఈ కిట్లను బుధవారం మండల విద్యాధికారి కాలేరు యాదగిరి కల్వల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేందర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశ పెట్టడం జరిగిందని ,దాంట్లో భాగంగా కేసముద్రంలో రెండు పాఠశాలకు మాత్రమే పూర్వ ప్రాథమిక విద్యకు అవకాశం ఇవ్వడం జరిగింది. దాంట్లో భాగంగా కల్వల పాఠశాలకు ఈ పూర్వ ప్రాథమిక ఉపకరణాల కిట్లును అందజేశామనికార్పొరేట్ పాఠశాలలో ఉండే విధంగా రకరకాల ఆటవస్తువులు ,ఆకర్షణీయమైన వస్తువులు పిల్లల కూర్చునేకుర్చీలు ,డెస్కులు,మొదలైనవి రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగింది. వీటిని బాగా ఉపయోగించి, ఉపాధ్యాయులు అందరూ పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేయాలని, పూర్వ ప్రాథమిక విద్యకు బలమైన పునాది వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు గోపి స్వరూప ,కృష్ణ ,హరికృష్ణ, శ్రీదేవి ,మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

